# [illegible]

రామనాథంగారికి కొడుకు పుట్టాడని వినగానే ఆ గ్రామం గ్రామం అంతా సంతోషించింది. 'ఈనాటి కన్నా కడుపు ఫలించింది' అన్నారు కొందరు. 'అదృష్టం' అన్నారు మరికొందరు. 'పోనీ పాపం' అన్నవాళ్ళు కొందరు. రామనాథం ఆ సంతోషం పట్టలేకపోయాడు. పట్టలేకపోవటానికి కారణం 'కొడుకు' కలిగాడనే. అయితే, అందరికంటే సంతోషించినవాడు రామనాథం తమ్ముడు రంగనాథం!

రామనాథం నలభై యేళ్ళవాడు. ఆ గ్రామంలో కాస్త వున్నవాళ్ళల్లో ఒకడు. ఇన్నేళ్ళుగానూ కళ్యాణి పిల్లల్ని కనలేకపోయింది. వాళ్ళ అదృష్టం రామనాథం నలభైయ్యో యేట ఫలించింది. ఆయన ఆ ఊళ్ళో మంచివాడు— 'సౌమ్యుడు' నలుగుర్ని ఆదరించే గుణం వున్నది. ఎవ్వరికీ అపకారం తలపెట్టడు. నాలుగు డబ్బులు దాన ధర్మాలు చేస్తాడు. అటువంటి రామనాథానికి లేక లేక కొడుకు కలిగితే ఆ గ్రామం సంతోషంతో ఊగిసలాడదూ?—

రంగనాథానికి ఇరవై ఆరేళ్ళు. రామనాథానికీ, రంగనాథానికీ మధ్య ఒకరిద్దరు పోయారు. రంగనాథం అన్నివిధాలా ఆ అన్నగారికి తమ్ముడు. ఇంకా పెళ్ళికాలేదు. తను పెళ్ళిచేసుకోనని భీష్మించుకు కూచున్నాడు. పెళ్ళిమీదా, పెళ్ళాంమీదా అతనికి ఇష్టంలేదు. వీటితో ఆ మనో ప్రవృత్తి ఎవరికీ అర్థంకాలేదు. ఎన్ని సంబంధాలొచ్చినా, రామనాథం ఎన్ని చెప్పినా అతను వినలేదు.

"ఏ మాట నేను కాదనను. నువ్వేదన్నా నేను కాదనను. కాని పెళ్ళివిషయంలోమాత్రం నన్నొత్తిడి చెయ్యకు. పెళ్ళిచేసుకోవాలనే అభిలాష కలిగినప్పుడు చూదాం" అంటాడు రంగనాథం. ఇంటిపని, పొలం పని అంతా రంగనాథమే చూడాలి. రామనాథం ఆ కష్టసుఖాలకు పోవటానికి అసలు అవకాశమేలేదు. ఏ పరిస్థితుల్లోనైనా సౌఖ్యం కలిగించుకున్నట్టు రంగనాథం విన్నాడా— ఊహూ ఊరుకోలేదు.

"నేనేం లోటుచేశాను? ఈ మాత్రం దానికి నువ్వు పొలంమీదికి వచ్చేయాలా? నువ్వింటిదగ్గర కూచుని నన్ను రమ్మని కాకిచేత కబురంపితే రానన్నానా?" అని వాదిస్తాడు. రామనాథం నవ్వి ఊరుకోటం తప్ప ఇంకేం చెయ్యడు. కళ్యాణికూడా చాలా నెమ్మదయిన మనిషి.

అంత మంచివాళ్ళమధ్య ఒక ముహూర్తాన పుత్రుడు జన్మించాడనగానే ఆ యిల్లు ఆరోజంతా దేవేంద్ర భవనమల్లే కలకలలాడిపోయింది. రంగనాథం తన అన్నకు కొడుకు కలిగాడనేవార్త చుట్టుపట్ల గ్రామాలకు తెలియజేశాడు. ఎంతమంది వచ్చారని!

రామనాథం కొడుక్కి వెంకటరమణమూర్తి పేరు పెట్టుకున్నారు. రంగనాథం ఆ రమణను ఒక్కసారి వదలడు. తన పంచప్రాణాలూ రమణే.

శ్రీ రావి కొండలరావు

రమణకు ఆరోనెల. రమణపుట్టాక ఈ ఆరునెల్లూ పండగలల్లే రోజులు గడిచాయి. రమణను అపూర్వంగా పెంచారు. ఆరోనెలకు వాడు బండల్లే, చూట్టానికి రెండుకళ్ళు చాలనట్టు అయినాడు.

ఆ సమయంలో హఠాత్తుగా జబ్బుచేసి కళ్యాణి మరణించింది! కలకలలాడుతున్న ఆ యిల్లు ఒక్కసారి కాంతివిహీనమైపోయింది. రామనాథం ఏడ్చాడు— ఊరంతా ఏడ్చింది— రంగనాథం గోలపెట్టాడు. "పాపం— మంచివాళ్ళకే కష్టాలు" అన్నది వూరు.

కళ్యాణి చావు రామనాథానికి తట్టుకోలేని దెబ్బగా తగిలింది. ఆతనికి భార్యమీద మమకారం హెచ్చు. ఆ యింట్లో రెండో ఆడదిక్కు లేదు. కళ్యాణి పోయిన వార్త విన్నాక ఎవరో బంధువులొచ్చారుగాని, వాళ్ళు వెంటనే వెళ్ళిపోయారు.

ఇప్పుడాయింట్లో వుంటున్నది రామనాథం, రంగనాథం, ఆరునెల్ల రమణ! కళ్యాణి పోయిన నాటంతో వారందాకా అయింట్లో పొయ్యి రాజేసి, గింజలు వుడికించే అవసరం కలుగలేదు. ఊళ్ళోవాళ్ళే ఎవరో వస్తున్నారు. కాస్త ధైర్యంచెప్పి, నాలుగు మెతుకులు తినిపిస్తున్నారు. పక్కింటివాళ్ళెవరో ఆపిల్లాడికి పాలచుక్కలు పోస్తున్నారు.

ఆ తర్వాత ఇంట్లో వంటబాధ్యతకూడా రంగనాథం మీదే పడ్డది. వదిన పోయినతర్వాత ఆమెకోసంపడ్డ బాధకన్నా— ఎక్కువగా బాధపడ్డాడు రమణ ఎట్లా పెరుగుతాడా అని రంగనాథం! ఉండీ వుండి ఎంత ఘోరమయిన పని చేసింది వదిన! పాపం— పిల్లవాడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నది! వాడిని పెద్దచదువులు చదివిస్తా నన్నది— మంచి సంబంధం చేస్తా నన్నది— వాడు ఏ పెద్దవుద్యోగమో, ఏ పెద్దపట్నంలోనో చేస్తూంటే తను కాలుమీదకాలేసుకుని చూస్తున్నట్టు కలలు కన్నది. అయితే, వాడికి ఆరు నెలలు దాటకుండానే వదిలిపెట్టి వెళ్ళిపోయింది. వాడి నెవరు చూస్తారు? పెద్దవాళ్ళిద్దరూ ఏ గంటో తాగుతారుగాని వాడిమాటేమిటి?— రంగనాథానికి రోజూ ఇవే ఆలోచనలు. ఈ ఆలోచనలతో రంగనాథం సగం మతమైపోతున్నాడు. ఇంకోధ్యాస లేదు. వంటచేస్తూ చేస్తూ మధ్యలో ఇంటి మూలకేసిచూసి, "ఎంతపని చేశావు వదినా!" అని పెద్దగా నిట్టూరుస్తాడు.

రమణను సాకటం రంగనాథానికీ, రామనాథానికీ బొత్తిగా చేతకాలేదు. ఎంత వూరివాళ్ళయినా ఇరవై నాల్గుగంటలూ వాడిని కనిపెట్టుకుని కూచోలేరు. ఏ అర్ధరాత్రో లేచి, వాడు జావురుమంటాడు— ఎంత వూరుకోపెట్టినా వాడూరుకోడు. పక్కింటివాళ్ళెవరన్నా వచ్చి, ఎత్తుకుంటే ఊరుకుంటాడు. పగలు కూడా వూరికే ఏడుస్తాడు.

"అమ్మ పోయిందని నీకూ విచారమేనారా బాబూ!" అంటాడు రంగనాథం.

సరిగ్గా పడుకోడు. వాడి సంగతి ఇద్దరికీ అర్థం కాకుండా వుంది.

రంగనాథం ఒకటే గమనించాడు. 'ఆడదిక్కు' అంటూ ఈయింట్లోవుంటే—ఈ యిల్లు నడుస్తుంది రవణా పెరుగుతాడు! ఈ ఆలోచన మెరుపల్లే మెరిసిన వుత్తరక్షణం రామనాథందగ్గరికి పరుగెత్తాడు.

"ఏనాడూ నీకు నేను ఏ విషయంలోనూ సలహాచెప్ప టానికి రాలేదు—ఎప్పుడూ నీ సలహా పాటించటమే గాని—" అన్నాడు. ఈ ప్రారంభం ఏమిటో రామ నాథానికి అర్థంకాలేదు.

"ఈ ఆలోచన నీకు తట్టినా తట్టకపోయినా నువ్వావిషయంగురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాకూడా నేను నీకు చెబుతున్నాను."

"ఏమిటూ?" అన్నాడు రామనాథం చిరాగ్గా.

"రవణ విషయం మనకు తేలకుండావుంది. వాణ్ణి పెంచటం మనకు దుస్సాధ్యం. ఈ కొద్దిరోజుల్లోనూ వాడెట్లావాడిపోయాడో చూడు—ఈ యింటికి రేపు వాడే అధిపతి. వాణ్ణి మనం అలక్ష్యం చెయ్యకూడదని నా వుద్దేశం."

"అవును నువ్వనేదేమిటి?"

"మరేంలేదన్నయ్యా! ఈయింట్లో ఆడదిక్కు అంటూ వుంటే నాకుతెలుసు రవణ నిశ్చయంగా పెరుగుతాడు. ఆడదిలేకుండా ఏ యిలు చూచినా, ఎంత లక్ష్మివున్నా 'లక్ష్మి' లేనట్లేవుంటుంది. ఇంటికి లక్ష్మివున్నట్లుం టుంది; రవణకు తల్లి వున్నట్లుంటుంది" అని ఆగాడు. రామనాథం మాట్లాడలేదు. 'సరే తర్వాత చెప్పు' అనికూడా అనలేదు.

'అందేత నువ్వు వెంటనే పెళ్ళిచేసుకో అన్నయ్యా!' అన్నాడు రంగనాథం జంకుతూనే.

"నీ కేం పిచ్చిగాని — నేను మళ్ళీ పెళ్ళాడటు మేమిటి?"

"ఏ కేం—నయస్సు మించిపోనూ లేదు. ఆసి అంతో అంతో వుండనే వుంది. పిల్లనిచ్చే పని ముందుకు రావటానికి భయపడుతున్నారేమో కాని, చాలామందికి ఇవ్వాలనే వుంది."

"అదేం జరిగేది కాదులే" అనేశాడు రామనాథం.

"కాదంటే ఎట్లా? నువ్వు కాదనకూడదనే వుద్దే శంతోనే నేను ఈ మాట నీకు చెప్పటానికి సాహసిం చాను. నువ్వు మరేమీ అడ్డు తగలకు. కావాలంటే బాగా ఆలోచించు. నీ సౌఖ్యంకోసం నువ్వు పెళ్ళిచేసుకో బోవటంలేదు. వాడికోసం—వాడి బతుకుకోసం—"

రామనాథం మాటా డకుండా గదిలోకి నిష్క్రమించాడు. తను రెండో పెళ్ళి చేసుకోటమా! ఆసలు తట్టని ఆలోచన రంగడికి తట్టింది. నిజమే! తన కింకేం కావాలి? వాడు బతికి బట్టకట్టి కులాసాగా వుండటం తప్ప! తనుబతికినా, వాడికోసమే బతకాలి...

అయితే, ఈ యింట్లో ఆడదిక్కు గడూ కావాలసిందే! రామనాథానికి 'రంగడి పెళ్ళి' గురించి తట్టిం ది. వాడు ఈనాటిదాకా పెళ్ళి చేసుకోలేదు. వాడు చేసు కుంటే, ఆమె మాత్రం పిల్లాణ్ణి చూడకుంటుందా? ఈ సందర్భంలో తను మళ్ళీ రెండో పెళ్ళి చేసుకుంటే "తమ్ముడికసలు పెళ్ళి లేకుండా ఈయనకు రెండో

సరికొత్త సీరియల్

సంకల్ప వికల్పాలు ★ ★

★

రచన

'మురయూ'

★

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

★ ఒకతెను అగ్ని వర్షం; మరొక తెను నందనవనం.

★ ఒకామె నుంచు మిగులు; మరొ కామె మందార పుష్పం.

★ ఒకచోటు నవ్వుల జల్లు; మరొక చోటు కన్నీటి వెల్లువ. ఒకచోట నిప్పు రవ్వలు, మరొకచోట కప్పు రపు కుప్పలు. ఇదీ లోకం—

★ ఈ లోకంలోని వేయి రహస్యాలు విడమరిచి విస్మయ చకితులను చేసే నవల.

12-10-55 సంచికనుండీ క్రమంగా ప్రచురిత మవుతుంది. చిత్తగించండి

పెళ్ళి కావాలా?" అని ఊరు తనను ఆడిపోసుకుం టుంది. వాడు మాత్రం ఇంకా ఎన్నాళ్ళిట్లా వుంటాడు? ఈ తరుణంలో రంగడు ఎదురు చెప్పటానికి లేవాడు రామనాథం.

"రంగా!" అని పిలాడు.

లోపల్నుంచి సమాధానం వచ్చింది — "వస్తున్నా నులు పోస్తున్నాను."

రామనాథానికి అనుకోకుండా నిట్టూర్పు వచ్చింది.

కాసేపటికి రంగనాథం వచ్చి "ఆలోచించావా అన్నయ్యా!" అన్నాడు.

"బాగా ఆలోచించాను."

"అయితే, రగరో ముహూర్తం పెట్టిద్దాం" అన్నాడు సంతోషంగా.

"అవును పెట్టిద్దాం. అయితే, ఆ ముహూర్తం నాకు కాదు. — నీకు"

రంగనాథం 'షాక్' తిన్నట్లు అయినాడు.

"మళ్ళీ నా విషయం మాట్లాడుతున్నావా అన్నయ్యా!"

"అవును — ఎన్నాళ్ళు నావుంటావు తం..."

"ఎన్నాళ్ళు కథ. జీవితాంతం ఇట్లాగే వుందా మని—"

"నీ మోహం. ఎవడు చెప్పాడా — వేదవాల్లో చనుకు నువ్వు. నా మాట విను. నేను మళ్ళీ పెళ్ళి చేసుకునేకంటే లక్షణంగా నువ్వు పెళ్ళాడడం మంచిది. ఎన్నాళ్ళు ఈ ఒంటరి బతుకు బతుకుతావు?"

"లేదన్నయ్యా! నీకు చాలాసార్లు చెప్పాను. నన్ను ఏ విషయంలో నన్నా ఆజ్ఞాపించు. ఆ పెళ్ళి విషయంలో మాత్రం వద్దన్నాను. నా మాట వదలిపెట్టు — నీ విషయం చూసాను."

"మన్నేం చూడ నవసరం లేదు. నీ జాగు నేను చూడకపోతే మరెవడు చూసాడురా?"

"ఇప్పుడు నేనేం బాగులేనా అన్నయ్యా?"

"మాటకు మాట చెప్పకు. పిల వాడి బాగుకోసం నువ్వు మాత్రం పెళ్ళెందుకు చేసుకోరాదూ?... నీకు పెళ్ళి నిశ్చయం చేస్తున్నాను." అని రామనాథం గది లోకి పోయాడు.

ఇప్పుడు రంగనాథం పూర్తిగా సిగ్గు పడి తలొ కట్టాడు. తనకు ఎంతమాత్రం పెళ్ళి నిశ్చయంగా ఇష్టం లేద. ఈ పిల వాడికోసం తనేమైనా చేసు కుంటాడు? తన అన్నను చేసుకోమని తను చెబితే, ఆయన తనకే అంటగడుతున్నాడు. ఏమయినా సరే, తను పెళ్ళికి అంగీకరించకూడదు. సాధ్యమయినంత



"ఏమిటిది వదినా? ఏమిటిదీ?" అన్నాడు రంగనాథం

రకూ అన్నయ్య చేత ఒప్పించాలి — కాకపోతే అన్యాదు హాధాం—

* * *

కాలంలో రోజులు గడిచినై. రంగనాథం పెళ్ళి విషయం మళ్ళీ అన్న దగ్గర తీసుకురానే లేదు. రామనాథం కూడా ఏమీ అనలేదు. ఆ రోజు మాత్రం రంగణ్ణి పిలిచి, "ఏం చేశావురా?" అన్నాడు రామనాథం.

"పెళ్ళి సంగతేనా? నేను ఏనాడో చెప్పాను అన్నయ్యా. దానికోసం నేను పెళ్ళాడి ప్రయోజనం లేదు. రమణ బాధ్యతంతా ఆమె వహించకపోతే, ఆమెతో పెళ్ళాడి తెచ్చినా ప్రయోజనం ఉండదు. బలవంతంగా చెప్పి ఒప్పించుకుందా మన్నా ఉదంతా కేవలం తెచ్చిపెట్టుకున్న అనురాగమే అవుతుంది గాని, ఆమె హృదయ పూర్వకంగా మాత్రం ఈ పని చెయ్యలేదు."

"అదంతా నువ్వు చూశావా ఏమిటి?"

"ఏమో — జరిగితే మంచి జరగవచ్చు — చెడూ జరగవచ్చు" రామనాథం కోపంగా వెళ్ళిపోయాడు. రంగడు నోరెత్తలేదు.

* * *

ఆ తర్వాత కొన్ని సంఘటనలు జరిగినై. ఊళ్ళో రామనాథం అభిమానులు కొందరు అయినా పెళ్ళి చేసుకోమని సలహాలు చెప్పారు. రంగడు పెళ్ళి చేసుకోనని గట్టిగా పట్టుపట్టాడు. వాడికి నచ్చజెప్పేకంటె, రామనాథమే మళ్ళీ పెళ్ళి చేసుకోవటం ఉత్తమమని అన్నారు.

"ఈ పిల్లవాడికోసం నాకు పెళ్ళేమిటి?" అన్నాడు రామనాథం.

"తప్పదు అయినా మీ వయస్సు రెండో పెళ్ళి చేసుకోవటానికి పెద్దేమీ కాదు" అన్నారు పొరిగువాళ్ళు. ఒకాయన సంబంధం కూడా తెచ్చాడు. ఇందులో రంగడి ప్రమేయం కూడా ఉన్నది. అన్నకు తెలీకుండా రంగడు ఈ సంబంధం పంపాడు.

రామనాథానికి పెళ్ళి నిశ్చయమైంది. అనేకమంది సలహాలివ్వటంవల్లనైతేనేం, రంగడి పట్టువల్లా ఆయన ఒప్పుకున్నాడు. ఆడపెళ్ళివారు స్థితిమంతులు కారు. కట్నం కానుక లేమీ యివ్వలేరు. పిల్ల బాగానే ఉంటుంది. పందొమ్మిది సంవత్సరాలు దాటినై. ఇంటిపనీ, వంటపనీ అతిజాగర్తగానూ, చక్కగానూ చేస్తుంది. ఆమె పేరు సరస. వాళ్ళది ఆ ఊరు కాదు. పదిమైళ్ళ దూరంలో ఒక గ్రామం.

రంగనాథం చాలా సంతోషించాడు. ఉత్సాహంగా పెళ్ళి పనులు జరిపించాడు. పెళ్ళి మరీ అతి వైభవంగా కాకపోయినా — వైభవంగా జరిగిపోయింది.

తన కొత్త వదిన మొహం చాలా ప్రశాంతంగానూ, నెమ్మదిగానూ కనిపించింది రంగడికి. సరసను చూస్తూ పొంగిపోయాడు రామనాథం.

భార్యను ఇంటికి తెచ్చుకున్న రాత్రి రామనాథం అన్ని విషయాలూ ఆమెకు చెప్పాడు —

"ఈ యింటికి ఈ రోజునుంచి నువ్వు యజమానురాలివి సరసా! ఈ యిల్లు పెద్ద యిల్లు. చూశావా? వెనక పాకలో పశువులున్నై. అక్కడ వాటిని అదుపులో పెట్టే మనిషి ఒక డుంటాడు. ఇంట్లో క్షురకా ఉంటాడు — పనిమనిషి వేరే ఒకతె వుంది. ఆమె కాక ప్రత్యేకంగా ఇంకో ఆమె నీ అవసరాలను చూస్తుంది. పిల్లందరిమీదా నువ్వు కన్నువేసి వుంచాలి. ఎట్లాగూ మా రంగడున్నాడనుకో. అయితే అన్నిటికంటె ముఖ్యం మా రమణ వున్నాడు. వాడు నా కొడుకు. కాని నువ్వు నా భార్యవు కాబట్టి, వాడూ ఇవ్వాళనుంచి నీ కొడుకే. వాడిమీద నువ్వు పంచ ప్రాణాలూ పెట్టి — నీ కడుపున పుట్టిన కొడుకుకంటె ఎక్కువగా చూసుకోవాలని నా కోరిక. వాణ్ణి నువ్వు ఏ మాత్రమూ వుపేక్షించవద్దు."

"సరే" అన్నది సరస. ఈ రాత్రి వేళ, ఈ భోగట్టా అంతా ఆమెకు అనవసరంగా తోచింది.

"వాడు తల్లిలేని బిడ్డ... వాడికి ఏ లోటూ రానివ్వవు గదూ"

"మీరింతగా నాకు చెప్పాలా ఏమిటి?" అన్నది సరస కొంచెం చిరాగ్గా.

రామనాథం మాట్లాడలేదు.

"ఇంకా ఏమన్నా వుందా చెప్పేది?" అన్నది విరక్తిగా.

(మిగతా 60 వ పేజీలో)

# ★ ★ ఆడదిక్కు ★ ★

(20 వ పేజీ తరువాయి)

రామనాథం 'ఇప్పుడు చెప్పిందంతా తేలిగ్గా కొట్టి పారేసిందా ఏమిటి?' అనుకున్నాడు.

సమాధానంకోసం సరసు అతని మొహంలోకి చూసింది. ఆ చూపులకూ, ఆమె మొహంలో అతనికి కనబడ్డ సౌందర్యానికీ రామనాథం ముగ్ధుడయ్యాడు.

"సరసూ!" అన్నాడు లాలనగా. ఆ పిలుపు కోసమే ఎదురుచూస్తున్నట్లు చటుక్కున అతనికి దగ్గరగా జరిగింది సరసు!

* * *

సరసు పిల్లవాణ్ని ఎత్తుకోటం — వాడికి పాలు పొయ్యటం — ఆడించటం — నిద్రపుచ్చటం — ఇవన్నీ చేసింది సుమారు ఇరవై రోజులపాటు. రామనాథం తన కోరిక నెరవేరిందనుకున్నాడు. రంగడూ సంతోషించాడు. ఐతే, ఆ తర్వాత నుంచీ రవణను గురించి జాగ్రత్త తీసుకోవటం మానేసింది ఆమె. రంగడు గమనించాడు. అదివరకు రంగడికీ రవణ సంగతే అక్కర్లేనంతగా జరిగింది.

"రవణకు పాలుపోశావా వదినా?" అన్నాడు రంగవాఘు..

సరసు సమాధానం చెప్పలేదు.

"ఏం వదినా?" అన్నాడు మళీ.

"నాకు తీరిక లేదు. నువ్వు పోసిపెట్టు" అన్నది.

రంగడు పాలుపోశాడు. 'నిజంగానే వదినకు తీరిక లేదు' అనిమాత్రం అనుకోలేదు.

ఆ మర్నాడు యింటికి వచ్చేసరికి రవణ ఘోరుమని ఏడవటం వినిపించింది రంగడికి. చూశాడు. పక్కనే వున్నది సరసు ఏదో పనిచేసుకుంటూ. ఆమె పిల్లాణ్ని ఎత్తలేదు— వూరుకోమనలేదు — 'అబ్బబ్బ' అని విసుక్కోటం కూడా విన్నాడు రంగడు. పరుగున వాణ్ని ఎత్తుకుని లాలించాడు.

"ఏం వదినా — అంతగా ఏడుస్తూంటే..."

"నువ్వు తీశావుగా!" అన్నది చిరాగ్గా.

వదినకు కోపం కూడా వుందని తెలుసుకున్నాడు రంగడు.

"వదిన ఎందుకో చిరాగ్గా వుందన్నయ్యా!" అన్నాడు రామనాథం యింటికి వచ్చాక.

"ఏంటి?", అన్నాడాయన వంటింట్లోకి పోతూ.

సరసు వంటపని చేస్తున్నది.

"సరసూ!" అన్నాడు.

ఆమె పలకలేదు. మళీ పిలిచాడు.

"ఏంటి?" అన్నది.

"ఏమిటా చిరాకుతో ఎందుకూ?...నాతో చెప్పవూ" రామనాథానికి సరసుమీద చెప్పలేనంత అనురాగం అంకురించింది. ఇంత అనురాగాన్ని ఆయన మొదటి భార్యమీద చూపనేలేదు.

"చెబుతా లెండి" అన్నది.

రామనాథం వెళ్లిపోయాడు.

* * *

మరికొన్ని రోజులు గడిచేటప్పటికి రంగనాధానికి పొలం వెళ్లే అవకాశం దొరకలేదు. అతను రవణకోసం యింటి దగ్గరే వుండాల్సి వస్తున్నది. కారణం — రవణను సరసు చూడటం లేదు!

ఒక రోజు రంగడు పిల్లాణ్ని ఎత్తుకుని యింట్లో తిరుగుతూంటే రామనాథం చూసి—

"ఎంతసేపూ నాణ్ని చూసుకుంటూ కూచుంటావు పొలం గిలం ఏమై పోతున్నదో ఏమో గమనిస్తున్నావా?" అనడిగాడు.

"ఊ"

"ఆ ఏమిటి! —నువ్వు వెళ్లకపోతే చెప్పు నేను వెళ్తాను."

"అక్కర్లేదన్నయ్యా— అన్నీ ఏర్పాటు చేశాను."

"అసలు నువ్వు ఒక్కసారన్నా పోకపోతే ఎట్లా?"

"రవణ సంగతి చూడాల్సివచ్చి",

"నువ్వే చూడాలా ఏమిటి — మీ వదినో?"

"ఆమె చూడటం లేదు."

రామనాథం త్రుళ్ళిపడ్డట్లయి— అది గమనించకుండా వుండాలని వెంటనే సర్దుకుని — నిష్క్రమించాడు.

రంగడికి పరిస్థితులు మారినట్లు కనుపించినై. ఏ ఉద్దేశంతో వదినను తను కోరుకున్నాడో—అదంతా తారుమారయింది. రవణను యీ వదిన మొదటిలాగా చూడటంలేదు. వాడి సంగతే అక్కర్లేకుండా వున్నది. ఈ పసికందును అలక్ష్యంచటం ఆమె మనసుకు ఎంతగా నచ్చుతున్నదో— అయినా పిడికోసం రెండో పెళ్లి చేసుకోటం అవివేకంగా తోస్తున్నది. సరే — తనే చూసుకుంటాడు. పిడికోసం పొలంపని పోతే పోయిందిగాక—

* * *

ఒకనాడు సాయంత్రం వంటిమెట్లు ఎక్కుతూంటే గోపల వదిన కేకలు 'ఇల్లు ఎగిరేట్లు' వినిపిస్తున్నయి.

"వెధవ బతుకు— వెధవ బతుకాఅని. పిడికోసం ఛస్తున్నాను. నా ఒతుకంతా తెల్లారిపోతున్నది... నా కర్మ... వెధవ చావనన్నా చావు..." అంటున్నది. ఎవరినో రంగడు గ్రహించాడు. రవణ ఏడుపు వినిపిస్తున్నది. రంగడు గదిలోకి వెళ్లేలోగా అతనికి రెండు చరుపులు కూడా వినిపించినై. పరుగున వెళ్లాడు—

"వదినా!" అన్నాడు రంగడు గదిలోకి దూకి రవణను తీసుకుంటూ.

"ఏమిటి వదినా— ఏమి టిది?"

"ఏమి టేమిటి?— ఒకటే గోల..."

"అయితే పసివాణ్ని పట్టుకుని కొడతావా?"

ఆమె చుర చుర చూసింది.

" ఈ అమాయకుణ్ని ఎంతగా కొట్టావు వదినా — వాడేంచేశాడు?..." అనేలోగానే రంగడి కళ్లల్లో నీళ్లు తిరిగినై.

"వాడు తల్లిలేని..." అనబోయాడు.

"తెలుసులే. నీకంత మమకారంవుంటే యింట్లో కూచుని లాలించలేకపోయావ్ — చెప్పొచ్చావ్... వెళ్ళు... ఛస్తున్నాను వెధవగోల — " అని చరచరా వెళ్లిపోయింది. రంగడు నిర్ఘాంతపోయినాడు. రవణను ఊరుకోమన్నాడు. పాలు పోశాడు. అంతసేపూ రంగడికి కళ్లమ్మట ఏకధారగా నీళ్లు ప్రవహిస్తూనేవున్నాయి. వదిన గొంతు నొక్కి చంపేద్దామా అన్నంత కోపం కూడా వోపక్కనుంచి వస్తున్నది!

రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతం అయింది. రామనాథం వీధిలోంచి వస్తూ చీకట్లో గుమ్మంలో చూసి— "ఎవ రది?" అన్నాడు. రంగడు అరుగుమీద కూర్చున్నాడు. వాడివళ్లో రవణ నిద్రపోతున్నాడు. రామనాథాన్ని చూశాక రంగడి దుఃఖం ఆగలేదు.

"అన్నయ్యా!" అన్నాడు. గొంతు బొంగురుపోయింది.

"ఏమిట్రా మళ్లీ?"

"నాకీ వదిన వద్దన్నయ్యా! ఇది వదిన కాదు రాక్షసి! రవణను ఎట్లా బాదిందో చూడు! వీడు ఏం పెరుగుతాడన్నయ్యా! నాణ్ని చూడకపోతే మానె — ఇట్లా చంపెయ్యాలా?... అన్నయ్యా — వద్దు — ఈ వదినొద్దు..." అన్నాడు వెర్రిగా.

"ఏమిట్రా నీ మొహం — వద్దేమిటి వద్దు — ఆనాడు వదిన కావాలి 'వదిన కావాలి' అని గోలపెట్టి నాకు పెళ్లిచేసినవాడివి నువ్వు — ఇవాళ నీ ఇష్టం వచ్చినట్లు 'ఒద్దు' అంటే పోతుందా యేమిటి ... ఆలోచించు..." అన్నాడు.

"అన్నయ్యా— నా మాట విను. పిల్లాణ్ని ఎట్లా బాదిందో. ఇదేం తల్లి బాబూ! నువ్వు చెప్పు ... చెప్పినా వినే ధోరణిలో లేదు. మనం ఎందుకోసం ఇలా యింటి యిల్లాలు కావాలనుకున్నాం? — ...నేను సమయానికి రాకపోతే, రవణ ఏమై పోయేవాడో—"

"ఏమిట్రా ఆ ఏడుపు? బుద్ధి, జ్ఞానం లేదూ? వెలుగుబడా నవ్వుతా రవన్నా..."

"అన్నయ్యా! నన్ను వదిలేసి వెళ్ళిపోతున్నావయ్యా!" లోపల్నుంచి చరుకు తాటాకుల్లాగే లేచింది.

"సుందరమ్మా మంగళసూత్రం — ఓహో — హిం(పేమ—ఈయనగారి కొక్కడికే యీ (పేమ— మరెవ్వరికీ వివ్వరు కాదు." అన్నది.

"అందుకేనా యేమిటి అట్లా బాధ?" అన్నాడు కోపంగా రంగడు.

"మాకేరా—ఆ కోసం — నీ నేం చేశావని — నా బ్రతుకంతా యింత హీనమై పోయింది?" అని రాగాలు మొదలెట్టింది.

"నోరు ముయ్యరా రంగా — వెధవ పేళాకూ నువ్వు" అన్నాడు రామనాథం లోపలికి పోతూ. రంగడు తగ్గిపోయాడు. తన అన్న వినాలు యింతగా మాట అనలేదు!... "నాకీ పడిన వన్నె" అని గొణిగాడు. "నీకీ తల్లి వద్దురా బాబూ!" అన్నాడు స్తబ్ధపోతున్న వదినతో!

కాసేపటికి నౌకరు వచ్చి, "బాబూ! భోజనానికి రమ్మంటున్నారు..." అన్నాడు రంగనాథంతో.

"నాకు ఆకలిగా లేదని చెప్పు."

నౌకరు వెళ్ళాడు. తరువాత మళ్ళీ పిలుపూ లేదు. పొద్దుగుంకి గడిచాక రామనాథం భోంచేసి వచ్చాడు.

"ఏందా — వాణ్ణే వుయ్యాల్లో వేసి, ఇంత అన్నం తినవా ఏమిటి?" అన్నాడు. అందులో ఏమాత్రమూ సానుభూతి, జాలీనా కనుపించలేదు రంగడికి. సమాధానం లేదు. ఓ క్షణం చూసి—"వెధవ పుర్ణరింపూ" అని లోపలికి పోయాడు రామనాథం.

ఆ చీకట్లో అలాగే రంగడు కూచుని వున్నాడు. ఊరికే కూచోలేదు — ఆలోచిస్తున్నాడు. ఆ ఆలోచనల్లో తన అన్న, పాత కళ్యాణి వదినా, ఈ కొత్త వదినా — తనూ—రవణా — అందరూ మెదిలారు. అందరి వ్యక్తిత్వాలనూ ఆలోచిస్తూ కూచున్నాడు. ఈ ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ—ఇంట్లోంచి నవ్వులు వినిపించినై. అవి పడకగదిలోంచి వస్తున్నవని — అవి అన్నయ్యా వదినలవే నని తెల్సుకోటానికి ఆ ఆలోచనలు అభ్యంతరం పెట్టలేదు. ఆ ఆలోచనల్లోంచి బయటపడ్డాడు! వదిన యింకా పకపకమని నవ్వుతూనే వుంది. ...అనుకోకుండా రంగడి పెళ్ళ పటపటలాడినై! కుర్రాడు ఏమై పోతాడో అన్న ఆలోచనకూడా లేకుండా ఈయనగారికి ఆ సరసాలూ, నవ్వులూ ఏమిటి? —ఎందుకా ఆయన పెళ్ళి చేసుకున్నది! ...చేసుకున్నా ఇంతగా భార్య మోజులో పడిపోవాలా?—రంగనాధానికి ఒకటే అర్థమయింది— ఈ నరకంలో యింకో క్షణం వుండ కూడదు. నా పాయశకుల్లా కష్టపడి రవణను చెంచు తాను" అనుకున్నాడు...

* * *

తెల్లవారేసరికి రంగనాథమూ, రవణా కనుపించ లేదని ఊరు ఊరంతా చెప్పుకున్నది!

# కాగితం ముక్క

(16 వ పేజి తరువాయి)

తమనంత క్షణం కళ్ళార్పకుండా చూసి మధు గదిలోకి వెళ్ళిపోయాడు. పరుపు మీదవేసుకుని, మొహం అంతా దిండుతో కప్పేసుకున్నాడు.

గుర్రపుబండీ వాకిట్లోకివచ్చి ఆగింది.

వసంత నవ్వుకుంటూ తల్లిదగ్గరకు వెళ్ళింది.

ముగ్గురూ లోపలికి వచ్చేశారు. మధుతల్లి, తండ్రి యేవేవిటో మాట్లాడుకుంటున్నారు. చివాలున మధు లేచి తలుపు ప్రక్కన తిరిగి వింటున్నాడు.

'...ఆ అమ్మాయినికూడా తీసుకువచ్చాడు. ఆయన పెళ్ళికూతురు మేనమామ. పిల్లాడువచ్చి చూస్తే నేమిటి. పిల్లనే తీసుకువస్తానని తీసుకువచ్చాడు... అన్నాడు మధు తండ్రి.

మధు ఒక్కగంతులోవెళ్ళి పరుపుమీద వాలాడు. దిండును గట్టిగా హృదయంమీదికి హత్తుకున్నాడు.

'అసలే మనవాడు మరీ వినటంలేదు. అందులో పెళ్ళి పిల్లాణ్ణి చూడటానికి వచ్చిందంటే యింకా వాడేమన్నా వింటాడా...' అంటూ తల్లి పెదిమ విరుస్తూ సమాధానంగా అన్నది.

తండ్రి కసురుకున్నాడు ప్రతివాడికీ నువ్వేనో అంటూ వుంటావని.

ఇక్కడ సుశీల పని ఉక్కిరి బిక్కిరి అయిపోతూంది. తాను యేం చేయాలో ఎట్లా ప్రవర్తించాలో యేమీ అర్థం కావటం లేదు. స్టేషన్లో అయితే యెట్లా గోట్లా యేదో సమాధానం చెప్పి అసలు విషయాన్నే కప్పివేసింది. తన మేనమామకు తానుకూడా ఒప్పుకుని వచ్చినట్లే అర్థమయింది. తీరా ఏం సంబంధానికి ఒప్పుకోమంటే ఏం చెయ్యాలి. యేదైనా అవకాశం తీసుకుని సాధిపోదామా. అది పిరికితనమే అవుతుంది. తానంత ధైర్యంగా యింటినుంచి వచ్చి యిక్కడ పిరికి దానిలాగ ప్రవర్తించడం చాలా అవమానమని సుశీల బాధపడుతోంది. ఏ ఆలోచనా తట్టడం లేదు. ముచ్చెమటలు పోసినాయి. ఇక్కడ ఒప్పుకుని వెళ్ళి, సమయానికి యేదో ఉపాయం పన్నవచ్చులే అంటూ మనస్సు కొంచెం కొంచెంగా సమాధాన పడుతోంది.

రంగారావుకు, సుశీల కంటే యెక్కువ భయంగా వుంది. స్టేషన్లో సుశీల చెప్పిన మాటలన్నీ నమ్మినట్లు ప్రవర్తించినా తనకు అనుమానం లేకపోలేదు. సుశీల యీ సంబంధానికి ఒప్పుకుంటుందని అంత కంటే ధైర్యం లేదు. తీరా ఆ సమయానికి అప్రతిష్ట పడిపోవాలేమోనని భయపడిపోతున్నాడు. సుశీలతో అన్నీ, యిపి చెప్పి నప్పచెబుదామంటే, అంత సులభంగా ఒప్పుకునే మాట కాదని రంగారావుకు బాగా తెలుసు. ఎట్లా జరుగుతో అట్లా జరుగుతుందనుకొనే ధైర్య ధోరణిలో వుండిపోయాడు.

మధు తండ్రి సామానంతాచేసి గదిలోకి వెళ్ళాడు మధు దగ్గరకు. తల్లి, కూతురు, మధు యేం చెబు తాడో అని ఆదుర్దాగా చూస్తున్నారు.

'ఒరేయి ఒక్కమాట విను. నేను నీకు చెప్పను. నీ మంచికే యే మాట చెప్పినా నా మాట విను...' తండ్రి సాత్విక ధోరణిలో సాగించాడు ఉపోద్ఘాతాన్ని.

'నాన్నా... నే నేదో ఆవేశంలో యేమేమో అన్నా నేమోగాని, నువ్వు చెప్పిన దానికి వ్యతిరేకంగా యెన్నడూ చెయ్యనునాన్నా నీ యిష్టమే నా యిష్టం... నువ్వేది చెబితే అదే చేస్తాను...' ఎంతో వినయంగా మధు అన్నాడు.

'మధూ...' తండ్రి కళ్లల్లో నీళ్ళు నిలువలేక పోయాయి.

'అమ్మా...అన్నయ్య మంచివాడే...'అన్నది వసంత.

"వాడి సంగతి నాకు తెలీదటే...' మధు తల్లి

'కాస్త సావిట్లోకి రా...' మధు తండ్రి.

మధు సావిట్లోకి వచ్చేశాడు. రంగారావు, సుశీల చెరొక కుర్చీలో కూర్చుని వున్నారు. మధు తండ్రి ఇంకొక కుర్చీలో కూర్చున్నాడు. మధు తల్లి, వసంత చాపమీద కూర్చున్నారు. మధు వాళ్లనాన్నదగ్గరి ప్రక్కనే కుర్చీలో కూర్చొని వున్నాడు. అందరూ కూడా ఒక్క క్షణం సేపు అట్లా వుండిపోయారు.

రంగారావుకు గుండె దడ యెక్కువయిపోయింది. సుశీల వైపునకు చూద్దామని యెంత ప్రయత్నించినా సాధ్యం కావటంలేదు.

మధు తండ్రే కల్పించుకుని, "రంగారావుగారూ" అన్నాడు. రంగారావుకు మరింత సంకటం ఏర్పడింది. 'సుశీల' అనలేకాయి ఆగేశాడు.

'నువ్వు అట్లా కూర్చోవటం యేమీ బాగా లేదు, ఒకసారి యిటు వైపుకు తిరుగు నా మాట విను...' అంటూ బుజ్జగించినట్లు చెబుతున్నాడు.

పట్టు బలవంతాన సుశీల మధువైపునకు తిరిగింది. తాను అనుకోకుండానే సుశీల కళ్ళు మధుమీదపడ్డాయి. సుశీల తన కళ్ళను నమ్మలేకపోయింది. కళ్ళు నులుపుకుని మళ్ళీ జాగ్రత్తగా మధువైపునకు చూసింది. తన హృదయం దడదడ కొట్టుకుంటున్నట్లనిపించింది.

'మా... ను... య్యా... నాకు యిష్టమే...' అన్నది సుశీల తనకు తెలీకుండా.

'ఆ...' అంటూ ఆశ్చర్యంగా సుశీల ముఖంలోకి చూశాడు రంగారావు. మధు ఎవ్వరికీ తెలీకుండా తన చేతిలో వున్న కాగితం ముక్కను ఒక్కసారి విప్పి చూస్తున్నాడు.